కర్నూలు | నంద్యాల వార్త

12 జనవరి , 2025 ఆదివారం పేజీలు 4

నిర్వీర్యమైన పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెడుతున్నాం : ఎమ్మెల్యే

నందికొట్కూరుటౌన్, జనవరి 11, ప్రభాతవార్త : వైసీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన పంచాయతీరాజ్ వ్యవస్థను కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ప్రత్యేక చొరవతో గాడిలో పెడుతున్నామని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని 10.బొల్లవరం, మల్యాల గ్రామాల్లో శనివారం గోకులం షెడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో గిత్తా జయసూర్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరాదారణకు గురైన సుమారు 13వేల గ్రామ పంచాయతీల్లో కూటమి హయాంలో అభివృద్ధి కోసం ఏకవాక్య తీర్మాణం చేశామన్నారు. ఎన్నో యేళ్ల తరువాత గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు

వేస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాడి రైతాంగాన్ని అదుకునేందుకు గ్రామాల్లో గోకులం షెడ్‌లను మంజూరు చేస్తున్నారన్నారు. ఈ షెడ్ల నిర్మాణానికి ముందుకు వచ్చే రూ.2,30,000లు రైతాంగానికి అర్థిక సాయం చేస్తున్నామన్నారు. విడతల వారీగా ఈ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. 2024 ఎన్నికల్లో 10.బొల్లవరం గ్రామం తనకు భారీ మెజారిటీ ఇచ్చిందని, అలాంటి గ్రామానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయడంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరును మొట్టమొదట బొల్లవరం గ్రామంలోనే ప్రారంభించామన్నారు. పేదలు ఏదైనా అనారోగ్య సమస్యలకు చికిత్సలు చేయించుకుంటే అలాంటి వారికి సిఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, సీనియర్ తెదేపా నాయకులు వీరం ప్రసాదరెడ్డి, మాంద్ర సురేంద్రనాథరెడ్డి, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

– గోకులం షెడ్డును ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి

పెద్దకడుబూరు,జనవరి 11,ప్రభాతవార్త : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అందుకు వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి, టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్నలు అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా నిర్మించిన గోకులం షెడ్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కొరకు పశువులకు దాదాపు రూ.2లక్షలతో గోకులం షెడ్డును నిర్మించారన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు త్వరలోనే రైతుభరోసా నిధులు ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే ప్రభుత్వం నుండి సబ్సీడీ యంత్రాలు,వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని తెలిపారు. మండలానికి దాదాపు 33గోకులం షెడ్లు మంజూరయ్యాయని అవసరం ఉన్న రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి షెడ్లను నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాముడు,ఇంచార్జ్ ఏపిఓ ఖాదర్‌భాషా, టిడిపి సీనియర్ నాయకులు ఏసేవు,మీసేవ అంజినేయులు,కంపాడు మునెప్ప,మాలపల్లి లక్ష్మన్న,సత్య,వివిధ గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ కో.. ప్రపంచస్థాయి ప్రాజెక్టు

- గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- భూ వివాదం పై పరిశీలన
- చిన్నచిన్న సమస్యలు పరిష్కరిస్తాం
- కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద ఆర్గానిక్ వ్యవసాయం చేపట్టాలి
- అటవీ భూముల అన్యాక్రాంతంపై స్పెషల్ డ్రైవ్

ప్రపంచస్థాయిలో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా పర్యటన లో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను హెలికాప్టర్ లో ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.. అనంతరం గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లోని హెలిప్యాడ్ కు చేరుకుని పరిశీలించారు.. అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్,పవర్ హౌస్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.. ప్రాజెక్ట్ పనితీరు, రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి గురించి కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సిఎం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు..

కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త : రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో గ్రీన్ కో కంపెనీ కి చాలా ప్రతిష్టాత్మకమైన పేరు ఉందన్నారు. ఈ కంపెనీ ఇప్పటివరకు భారతదేశంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఇవి కాకుండా అదనంగా మరో రూ. 20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నారన్నారు.. 12,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించారని, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించార న్నారు.. పిన్నాపురం ప్రాజెక్ట్ కు ఇప్పటివరకు రూ. 12 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. అదనంగా మరో రూ.10 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారన్నారు..

• వివరాలు 2లో

డిప్యూటీ సీఎంను కలిసిన కర్నూలు ఎస్పీ..

కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు వద్ద ఏర్పాటు చేసిన అల్రా మెగా సోలార్ పార్క్, ప్రపంచంలోనే మొదటిది, పెద్దది అయిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఏరియల్ వ్యూ సందర్శనకు విచ్చేశారు. కర్నూలు ఎయిర్పోర్టులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారిని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కలిసి పుష్పగుచ్చ అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను, భద్రతను జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన.. నంద్యాల జిల్లా ఎస్పీ

నంద్యాల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు నంద్యాల జిల్లా పాణ్యం మండలం కందికాయపల్లే గ్రామంలో ప్రపంచంలోనే మొదటిది,పెద్దది అయిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సందర్శనకు విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా

శ్రీశైలంలో వైభవంగా ప్రారంభమైన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి11, ప్రభాతవార్త అష్టదశ శక్తి పీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో శనివారంనాడు మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నిక దీక్షతో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఏడురోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 17వ తేదితో ముగియనున్నాయి. లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారికి విశేషార్చనలు, మహాశక్తిస్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు,జపాలు పారాయణలు నిర్వహించబడుతున్నాయి. ఉదయం 8.45గంటల నుంచి ఆలయప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమ శాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, స్థానాచార్యులు (అధ్యాపక), అర్చకస్వాములు,వేదపండితులు,అధికారులు సంప్రదాయబద్ధంగా ఆయలప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు. యాగశాల ప్రవేశం చేసిన వెంటనే లోకక్షేమాన్నికాంక్షిస్తూ వేదపండితులు వేదపఠనంతో వేదస్వస్తి నిర్వహించారు. తదుపరి దేశం శాంతిసౌభాగ్య లతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురవాలని,దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరుగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు,వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోకకల్యాణ సంకల్పాన్ని చెప్పారు. సంకల్పం తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను చేయడం జరిగింది. తరువాత చండీశ్వరునికి విశేష పూజలు జరిపించబడ్డాయి. తదుపరి కంకణ పూజ–కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండస్థాపన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. అదే విధంగా సాయంకాలం అంకురార్పణ, ద్వజారోహణ, ద్వజపటాన్ని ద్వజ స్తంభంపై ఎగురవేసారు. ఈబ్రహ్మోత్సవాలలో సకల దేవతలు క్షేత్రంలోనే ఉంటూ ఉత్సవాలను తిలకిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కంటున్నాయి.

అధికారులు నా డబ్బులు తిన్నారేమోనని.. అనుమానంగా ఉంది..?

– నాకు అన్యాయం జరుగుతుందని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు..

ఆదోని అర్బన్,జనవరి 11, ప్రభాతవార్త పట్టణంలో నేషనల్ హైవే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ హైవే ఆదోని మీదుగా వెళ్లడం వలన ఆదోని నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని పురప్రజల్లో గట్టి నమ్మకం ఉంది. అయితే హైవే కోసం కొంతమంది బాధితులు విలువైన స్థలాలను కోల్పోయారు. హైవే పనులు శరవేగంగా జరుగుతున్నా తమకు ఇంతవరకు నయాపైసా కూడా అధికారులు ఇవ్వలేదని బాధితులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే సర్వేనెంబర్ 572/2,572,ఎల్‌పి నంబర్ 42/91,పక్కపక్కనే ఉన్న గాయత్రి ఎస్టేట్,కమల్ స్టేట్‌లో జి మధుసూదన్ రావు మరియు ఆయన భార్య వరలక్ష్మి పేరు మీద ఎనిమిదిన్నర సెంట్ల భూమి ఉంది. దీంతో పాటు ఒక బోరు కూడా ఉంది. అయితే హైవే రోడ్డు రావడంతో వీరి భూమి మొత్తం హైవే రోడ్డులో కలిసిపోయింది. అయితే అధికారులు వారి కుటుంబ సభ్యులను పిలిపించి మీ భూమి హైవే రోడ్డులో పోయిందని ఇందుకుగాను నష్టపరిహారంగా గవర్నమెంట్ నుండి నీకు అమౌంట్ వస్తుందని తెలియజేశారు. ఇది విన్న ఆ కుటుంబ సభ్యులు రూపాయిరూపాయి కూడబెట్టి కొన్న స్థలమని దయచేసి ఆ స్థలంలో హైవే రోడ్డు వేయకూడదని ఎన్నిసార్లు బ్రతిమాలినా సబ్ కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు కుదరదని తేల్చి చెప్పడంతో గత్యంతరం లేక ఆదోని అభివృద్ధి కోసం ఇక తప్పదని తెలుసుకుని సరే అంటే సంబంధిత అధికారులు మాత్రం వారు చేసిన సర్వేలో మాత్రం ఎనిమిదిన్నర సెంట్లు ఉన్న స్థలాన్ని ఐదున్నర సెంట్లు ఉన్నట్లు

చూపిస్తున్నారని సర్వే చేసిన అధికారులు ఇష్టం వచ్చినట్లు సర్వే చేశారని ఇదిఏంటని అధికారులను అడుగుతుంటే అప్పుడు చేస్తాం..ఇప్పుడు చేస్తామంటూ కాలం వెళ్లదీస్తున్నారని బాధిత కుటుంబానికి చెందిన కీర్తికిరణ్ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. హైవే రోడ్డు పనులు వారి ప్లాంట్ వరకు వేస్తున్న పక్కన ఉన్న ప్లాట్లు వాళ్లకి అమౌంట్ పడిన మాకు మాత్రం ఇప్పటివరకు నయాపైసా కూడా అకౌంట్‌లో పడలేదని వారు ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా చూసి చూడనట్లు పట్టించుకోవడం లేదని దీన్నిబట్టి చూస్తుంటే అధికారులే డబ్బులు తిన్నారా..అనే అనుమానాలు కూడా వస్తున్నాయని ఇది కాకుండ మా స్థలంలో ఏవైనా బోరు వేసి ఉంటే కూడా వాటికి నష్టపరిహారం ఇస్తామని చెప్పిన అధికారులు మా ప్లాంట్‌లో బోరు ఉందని కూడా సర్వే చేయలేదని ఇవన్నీ చూస్తుంటే మాకు ఎన్నో అనుమానాలు వస్తున్నాయని కీర్తికిరణ్ తెలియజేశారు. దయచేసి అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో కుటుంబ సమేతంగా రోడ్డుపై బైఠాయిస్తామని వారు హెచ్చరించారు. ఉన్న వారిని ఒకలా..లేని వారిని ఒకలా..అధికారులు చూడకూడదని వారు విజ్ఞప్తి చేశారు.

గోకులం షెడ్లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

– పాడి రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది

బనగానపల్లెరూరల్, జనవరి11, ప్రభాతవార్త: రాష్ట్రంలో పశు సంపద మీద ఆధారపడి జీవనం సాగించే చిన్న, సన్నకారు రైతులకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం గోకులం షెడ్ల పథకాన్ని తీసుకువచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గత తేదేపా ప్రభుత్వ హయాంలో గోకులం షెడ్ల పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. తరువాత 2019లో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసిందన్నారు. తిరిగి నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ గోకులం షెడ్ల పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఎంతో ఉత్సాహంతో దీనిని అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలోని పేద రైతులందరికి అండగా నిలవాలనే ఆలోచనతో ఈ పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. పశు సంపద రైతులకు చేదోడుగా ఉంటుందని అయితే పశువులకు నీడ కోసం, పెంపకానికి స్థలం వంటి ఇబ్బందులు ఉండకూడదనే మిని గోకులం, గోకులం షెడ్ల పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద రైతులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అభినందనలు

తెలిపారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో ఇప్పటికే కొన్ని గోకులం షెడ్లు మంజూరుకాగా త్వరలో మరింత మంది రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఐదెకరాలలోపు భూమి ఉన్న రైతులందరికి, గోకులానికి అర్హత కలిగిన ప్రతి రైతుకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కావునా రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి పరుస్తాం..

– ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

కౌతాళంరూరల్, జనవరి11, ప్రభాతవార్త; గ్రామాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, ప్రజా సంక్షేమానికే కట్టుబడి ఉన్నారని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కౌతాళం మండలంలోని రాజనగర్ క్యాంపులో కొత్తగా నిర్మించిన గోకులం షెడ్లను టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, కౌతాళం మండల నాయకులు ఉలిగయ్య చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ముందుకెళ్తున్నాడన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ నుంచి గోకులం షెడ్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రైతులకు పాడి, పరిశ్రమల పంటలకు స్వేచ్ఛని, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముత్తురెడ్డి, అడివప్పగౌడ్, వెంకటపతిరాజు, తుంగభద్ర ప్రాజెక్టు చైర్మన్ టిప్పసుల్తాన్, సుబ్రమ్మణ్యరాజు, పట్టాభి, సౌద్రి బసవరాజు, హాల్వి సిద్ధప్ప, రామలింగ, బీజేపీ ఈడిగ హనుమంతు, జనసేన మండల నాయకులు రామాంజనేయులు, ఈరన్న, మారెప్ప, చంద్రన్న, యువ నాయకులు సతీష్‌నాయుడు, ఈరన్న, ఎంపడీఓ సుబ్బరాజు, ఏపీఓ మాధవశంకర్, మాధవరెడ్డి, అయ్యప్ప, నరసప్ప, మహాదేవ, మహానంది, శంకర్, కురువ వీరేష్, సోమనాథ్, పక్కిరయ్య, బసవరాజు, నాగిరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో పార్వేటకు అడ్డంగా అంగల్లు..!



– పట్టించుకొని దేవాలయ అధికారులు

ఆళ్లగడ్డ, జనవరి 11, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీఅహోబిలం లక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవం, బ్రహ్మోత్సవాలు అంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి. ఈనెల 15వ తేది నుండి పార్వేట ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అయితే అహోబిలంలో శ్రీఆంజనేయస్వామి గుడివద్దకు పార్వేట ఉత్సవం పోవడానికి బొమ్మలు తదితర అంగల్లు దారిమొత్తం అక్రమించుకొని స్వామివారి పార్వేట ఉత్సవంకు ఆటంకంగా ఉన్నాయి. ఈ అంగల్లు దారికి ఇరువైపులా ముందుకు రావడంతో

పార్వేట ఉత్సవం శ్రీఆంజనేయస్వామి గుడివద్దకు పోవడానికి దారిలేకుండా పోయింది. ఈపరిస్థితిని శ్రీఅహోబిల దేవాలయం అధికారులు చూసి కూడ చూడనట్టు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని భక్తుల సమాచారం. ఇప్పటికైనా దేవాలయ అధికారులు స్పందించి శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవానికి ఆటంకం లేకుండా అంగళ్ళను పూర్తిగా వెనుకకు జరిపించాలని స్వామివారి భక్తులు కోరుకుంటున్నారు.

గ్రీన్ కో.. ప్రపంచస్థాయి ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి) :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత రెండు దశాబ్దాలుగా ఐటీ, తర్వాత గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టారన్నారు..2021 సంవత్సరంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు చాలా వేగవంతంగా ముందుకు వెళుతుందన్నారు.. ఈ ప్రాజెక్టు లో అటవీ శాఖకి సంబంధించి ఏవో ఉల్లంఘనలు జరిగాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టును చూసేందుకు వచ్చానన్నారు .. ఉమ్మడి జిల్లాలో పిన్నాపురం ప్రాజెక్టు మొత్తం 2 వేల 800 ఎకరాలలో ఉందన్నారు.. ఇందులో కంపెనీ ప్రభుత్వం నుండి లేదా రైతుల నుండి 1700 ఎకరాల భూమిని కొనిందన్నారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని కంపెనీ కొనుగోలు చేసిందన్నారు..ఇందు కోసం కాంపెన్సేటరీ యాక్ట్ కింద 365 హెక్టార్ల భూమిని నెల్లూరు లో ఇవ్వడంతో పాటు అటవీ మొక్కల పెంపకానికి అదనంగా 36 కోట్ల రూపాయలను కూడా ఇచ్చారన్నారు. ఈ ప్రాజెక్టు లో రెవెన్యూ, అటవీ శాఖ మధ్య 45 హెక్టార్ల భూమికి సంబంధించి కొంత వివాదం ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు..ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. ఈ స్థాయిలో భారీ ప్రాజెక్టును నిర్మించడం చాలా గొప్ప విషయమని తెలిపారు.భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో సహకరిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న చిన్న సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు..అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు =వెళతామని తెలిపారు.. భారతదేశంలోనే ప్రధాన మంత్రి ప్రత్యేకించి వన్ నేషన్ వన్ ఎనర్జీ" కాన్సెప్ట్ ద్వారా మన ఎనర్జీ అవసరాలను మనమే సమకూర్చుకునేలా చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన ఎనర్జీని విదేశాలకు కూడా విక్రయించి ఫారిన్ ఎక్స్చేంజ్ రెవెన్యూ వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు కర్నూలు, నంద్యాల జిల్లాలకే కాక మొత్తం భారతదేశానికి పేరు తెచ్చే ప్రాజెక్టు అని పేర్కొన్నారు. అదే విధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద గ్రామాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆవుల సంతతి పెంచేలా గోకులాలు ఏర్పాటుచేయాలని, స్థానిక గ్రామాలకు సహకరించాలని, పాఠశాలకు కూడా అవసరమైన సదుపాయాలు కల్పించేలా చూడాలని గ్రీన్ కో యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. రాళ్లు, రప్పలు ఉన్న స్థలంలో దేశం గర్వించదగ్గ సంస్థను ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరిగిందని గ్రీన్ కో సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారుగా 43 లక్షల ఇళ్లలో, నెలకు 200 యూనిట్ల వరకు ఇవ్వగలిగే సామర్థం ఉందని, వ్యవసాయానికి సంబంధించి రాష్ట్రంలో 50 శాతం లోడ్ తీర్చగలదని,రాష్ట్రానికి అవసరమైన మూడవ వంతు ఎనర్జీనీ ఈ ప్రాజెక్టు తీర్చే అవకాశం ఉంటుం దన్నారు. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వ, అటవీ శాఖ భూములు చాలావరకు అన్యాక్రాంతం అయ్యాయని, వీటికి సంబంధించి అన్ని జిల్లాల్లో త్వరలోనే స్పెషల్ డ్రైవ్ పెట్టేందుకు చర్యలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, సీఈవో కృష్ణ, నంద్యాల, కర్నూలు జిల్లాల డిఎఫ్ఓలు పాల్గొన్నారు..

మండలస్థాయి స్పోర్ట్స్ మీట్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

గడివేముల, జనవరి11, ప్రభాతవార్త; శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగిన థర్డ్ మండలస్థాయి స్పోర్ట్స్ మీట్ 2024-25 ఆటల పోటీల్లో విజయం సాధించారు. ఇందులో మండలంలోని అన్ని పాఠశాలలు పాల్గొన్నాయి. రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నుంచి అండర్-11 గన్ని బ్యాగ్స్ పోటీల్లో డి.వెంకటకృష్ణుడు(5వ తరగతి), స్కిప్పింగ్ పోటీల్లో స్మృతి కుమారి (5వ తరగతి), అండర్-14 రిలే రన్నింగ్ పోటల్లో ఎస్‌బీజే విష్ణుతేజ, డి.రామధనుష్, చాంద్‌బాషా, హరిచరణ్, లాంగ్‌జంప్‌లో మహీదర్, 200 మీటర్లు రన్నింగ్‌లో ఎ.హరిచరణ్ ప్రథమ బహుమతి, డి.చాంద్‌బాషా ద్వితీయ బహుమతి, వంద మీటర్ల రన్నింగ్‌లో బి.రాజేశ్వరి, అండర్-17 రిలే రన్నింగ్‌లో నిఖీల్, దినేష్, జోగేశ్వర్, సుమోదర్, వంద మీటర్ల రన్నింగ్‌లో దినేష్, నిఖీల్, 200 మీటర్ల రన్నింగ్‌లో జి.జోగేశ్వర్, 400 మీటర్ల పోటీల్లో సుమోదర్, బాలాజీనాయక్, లాంగ్‌జంప్‌లో యం.అనుభాయి, సుమోధర్, షాట్‌పుట్‌లో దినేష్, రిలే రన్నింగ్ 400 మీటర్ల పోటీల్లో అనుభాయ్, జోష్ణ, అమృత, లికిత, క్యారమ్స్ పోటీల్లో భారతి, వైష్ణవి, చెస్ పోటీల్లో కార్తికేయలు గెలుపొందారని కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు చదువులో రాణణంచేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్రరావు, జేఎస్‌డబ్ల్యూ అందజేసిన ట్రోఫీలు, మెడల్స, సర్టిఫికెట్స్‌ను ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులు హక్కుల కోసం పోరాడాలి

- సీఐటీయూ నాయకులు

ఆదోనిలీగల్, జనవరి11, ప్రభాతవార్త; కార్మికుల హక్కుల కోసం ప్రతిఒక్కరూ పోరాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు, జిల్లా నాయకులు రామాంజనేయులు, ఈరన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్, అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు కనీస వేతనాలు అందించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మున్సిపాలిటీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరి రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ.28 వేలు జీతం అందించాలన్నారు. కార్మికులందరూ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానందరెడ్డి, పట్టణ కార్యదర్శి పి.ఎస్.గోపాల్, మండల కార్యదర్శి వీరారెడ్డి, కృష్ణమూర్తి, శంకర్, రంగ, వీరన్న, వీరప్ప, వరలక్ష్మి, సోమక్క, పుష్ప, పద్మ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు శ్రీకారం

- హరి నవోదయ కేంద్రం డైరెక్టర్ హరికృష్ణ

ఆదోనిలీగల్, జనవరి11, ప్రభాతవార్త; నేటి సమాజంలో ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఢీకొని ముందుకు సాగాలంటే పోటీ పరీక్షలు చాలా అవసరమని, వాటి ద్వారానే విద్యార్థులు బంగారు భవిష్యత్ నిర్ణయించబడుతుందని హరికృష్ణ నవోదయ కోచింగ్ కేంద్రం అధినేత, డైరెక్టర్ హరికృష్ణ, డాక్టర్ బారికి చంద్రశేఖర్ చారిటబుల్ ట్రస్టు అధినేత చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం నవోదయ కోచింగ్ సెంటర్ ఉచిత నవోదయ ఎంట్రాన్స్ పరీక్షను విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన, రాసే విధానం, మెళుకువలు, నైపుణ్యం లాంటివి నేర్పించాలన్నారు. అలాంటప్పుడే పోటీ పరీక్షలను చాకచక్యంగా ఎదుర్కొన గలుగుతారన్నారు. బంగారు భవిష్యత్‌ను అధిరోహించాలంటే ఇష్టంతోపాటు కష్టం కూడా చాలా ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈనెల 18న ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన నవోదయ పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఢీకొంటారని, విజయదుందుభి బాటలో పయనిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు ఎం.నరసింహా, ఉపాధ్యాయులు కౌసల్య, విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే తెదేపా ధ్యేయం..!

తుగ్గలి,జనవరి 11,ప్రభాతవార్త: రాష్ట్రంలో పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి కార్యనిర్వాహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర నాయకులు బత్తిన వెంకట్రాముడు,తిమ్మయ్య చౌదరి,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరిలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జి ఎర్రగుడి,సిజి తాండ,చెరువు తాండ,జప్ల తాండ, గిరిగెట్ల, అమీనాబాద్,చెన్నంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఆయా గ్రామాల టిడిపి నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుపోషకులు పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున గోకులాలు మంజూరు చేసి పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతాంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న మినీ గోకుల షెడ్లు నిర్మాణాలు పాడి రైతులకు వరంలాంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హేమసుందర్,టిఏలు రామకృష్ణ,పరిదప్ప, మాజీ ఎంపిపిలు చంద్రన్న,కొమ్ము వెంకటేష్,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,మనోహర్ చౌదరి,శంకర్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రమేష్ నాయక్,మధుబాబు,రమేష్,బలరాముడు,గిరిగెట్ల మల్లి,బుడ్డన్న, చెన్నంపల్లి మాభాష,కోటేశ్వర్‌గౌడ్, రామయ్య,నారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, గోవిందు, జయరాముడు నాయక్,సతీష్,దేవేంద్ర, అక్బర్,రంగస్వామితో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి మరోసారి ఎన్నిక

పెద్దకడుబూరు,జనవరి 11,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వినర్‌గా మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన బాపురం రామ్మోహన్‌రెడ్డి మరోసారి ఎన్నికైనట్లు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి శనివారం విలేకర్లకు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు పంపించడం జరిగిందన్నారు. వచ్చే ఐదేళ్ల మండలంలో పార్టీ బలోపేతానికి రామ్మోహన్‌రెడ్డి కృషి చేయాలని తెలిపారు. మండల కన్వినర్‌గా ఎన్నికైన రామ్మోహన్‌రెడ్డికి పలువురు వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,యువనేత ప్రదీప్‌రెడ్డిల సహకారంతో మరోసారి మండల కన్వినర్‌గా ఎన్నుకున్నందుకు రామ్మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం

చాగలమర్రి, జనవరి 11, ప్రభాతవార్తః విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు తెలిపారు. శనివారం చాగలమర్రిలోని వాసవీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి వెంకట్ వసంతకు కరసాపండెంట్ ఆర్‌వి రమణగుప్తా ప్రోత్సాహక బహుమతి అందజేశారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గుంటూరులో జరిగిన మున్సిపల్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయినందుకు అభినందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సెక్రెటరీ సాగర్, క్రిష్ణ ప్రసాద్, పుల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, రిటైర్డు లెక్షరర్ భగవాన్ తదితరులున్నారు.

ఘనంగా లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి

చాగలమర్రి, జనవరి 11,ప్రభాతవార్తః స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహుదూర్ శాస్త్రి 125వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం కాలనీలోని నంద్యాల జిల్లా టిడిపి బిసిసెల్ స్పోక్‌పర్సన్ చల్లా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో లాల్ బహూదూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ రెండవ ప్రధాన మంత్రి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖపాత్ర దారి భారతజాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్‌నాయకులుగా లాల్ బహూదుర్‌శాస్త్రీ పనిచేశారన్నారు. 1920లో భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తనస్నేహితుడు నితిన్ ఇస్లావత్‌తో కలిసి పనిచేశారన్నారు. మహాత్మగాంధీ ప్రభావంతో మొదట మహాత్మగాంధీకి, జవహర్ లాల్‌కు అనుచరుడిగ ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో గుత్తినరసింహులు, భాస్కర్‌రెడ్డి, టైలర్ చోటు, మహాబూబ్‌బాష, బాలదస్తగిరి, కసినెని ఓబులేసు, అబ్దుల్లా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యల్లావత్తులలో అగ్నిప్రమాదం

-మరో ఐదు పశువులకు స్వల్పగాయాలు

రుద్రవరం, జనవరి 11, ప్రభాతవార్తః మండల పరిధిలోని యల్లావత్తుల గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో ఆవు, గేదె మృతిచెందగా మరియు గేదె, ఎద్దు తీవ్రంగా గాయపడగా మరో ఐదు పశువులకు తీవ్రగాయాలు అయ్యాయి.గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సహదేవుడు, నడిపి నరసింహుడు అనేరైతులకు చెందిన ఆవులు, ఎద్దులు, గేదెలను పశువుల పాకలో కట్టివేసి ఉంచారన్నారు. తెల్లవారుజామున విద్యుత్ షాట్ సరూ ్క్యట్‌తో మంటలు వ్యాపించి పశువులు కట్టివేసి ఉంచిన గుడిసెను వ్యాపించడంతో గుడిసె పూర్తిగా దగ్ధం అయిందన్నారు. ఈప్రమాదంలో ఇద్దరు రైతులకు దాదాపు రూ.6 లక్షల నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్థులు తెలిపారు విషయం తెలుసుకున్న యర్రగుడిదిన్నె పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ సర్పంచ్ చంద్రమోహన్ జిఓఓ దుర్గాప్రసాద్‌లు హుటాహుటిన అక్కడికి వెళ్లి పరిశీలించారు.తీవ్రంగా గాయపడిన పశువులకు వైద్యసేవలు అందించారు. జరిగిన ప్రమాదం గురించి చనిపోయిన పశువులకు సంబంధించిన నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని వైద్యాధికారి ప్రతాప్ తెలిపారు.

-14న స్వామివారి కళ్యాణం

-ముస్తాబౌతున్న తాండవ మల్లేశ్వరస్వామి ఆలయం

కొత్తపల్లె, జనవరి 11, ప్రభాతవార్తః మండల కేంద్రం కొత్తపల్లెలో ఈనెల 13 నుంచి 16 వరకు జరిగే తాండవ మల్లేశ్వస్వామి తిరునాల కోసం ఆలయం ముస్తాబౌతుంది. 13న తాండవ మల్లేశ్వరుని పెండ్లికుమారునిగా ముస్తాబు కార్యక్రమాలు, 14న తాండవమల్లేశ్వరస్వామి పార్వతీదేవి ఉత్సవమూర్తులకు కళ్యాణమహోత్సవం, 15న ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం, ప్రభోత్సవం, 16న పార్వేట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. పురానగాదల ప్రకారం హరివరం, తులసిపురం, చింతలపల్లెపాడు అనే నాలుగు గ్రామాల కలయికే కొత్తపల్లి. గతంలో అయా గ్రామాల్లో గత్తర (కలరా)రావడంతో వందల సంఖ్యలో మరణించడంతో మిగిలినవారంతా ఒక కొత్త ప్రదేశానికి చేరుకొని కొత్తగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఈ ప్రదేశానికి కొత్తపల్లి అని నామకరణం చేశారు. అప్పటి నుండి గ్రామస్థులంతా ప్రతియేటా జనవరి మాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో తిరునాల నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలుచెబుతున్నారు. కొత్తపల్లిలో వెలసిన తాండవ మల్లేశ్వర ఆలయం అతిపురాతనమైంది. ఇక్కడ శివుడు తాండం చేయడం వల్ల తాండవ మల్లేశ్వర ఆలయంగా పేరు వచ్చినట్లు అక్కడి ప్రజల విశ్వాసం. అందుకే ఈస్వామిని దర్శించుకుంటే శ్రీశైల మల్లిఖార్జునుని దర్శించుకున్న పుణ్యఫలమని భక్తుల నమ్మకం. ఈఆలయాన్ని వంద సంవత్సరాల క్రితం జనమేజయ మహారాజు నిర్మించినట్లు అప్పటి నుండి అచారంగా వస్తున్న సాంప్రదాయంగానే తిరునాల నాలుగు రోజులు జరుపుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

దేవనకొండలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

దేవనకొండ,జనవరి 11,ప్రభాతవార్త: మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్‌లో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల లో నైపుణ్యం, శ్రమ ఓపిక,సహనం అనే లక్షణాలు ఏర్పడతాయని ప్రధానోపాధ్యాయులు బి ఉచ్చీరప్ప అన్నారు. ఈ పోటీలు పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కరస్పాండెంట్ పి రఘునాథ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షబానా,వసంత, లక్ష్మీదేవి, రంగస్వామి, శ్రావణి,హేమలత,ఉష, మహేశ్వరి, నాగవేణి,సునీత, బద్రునిస,గాయత్రీదేవి, భవాణి, తారామణి,శ్రీదేవి, రామేశ్వరి, జహీదా,తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడడంలో ఎన్‌డిఏ ప్రభుత్వం విఫలం

ఆదోని,జనవరి 11,ప్రభాతవార్త: వ్యవసాయ రంగాన్ని కాపాడడంలో ఎన్‌డిఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్,ఏపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్యలు ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏపి రైతుసంఘం నియోజకవర్గ సమితి సమావేశం హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానుద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి,టిడిపి,జనసేన పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన బిజెపి ఇచ్చిన మాటను మడతపెట్టి రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారని అయితే కేంద్ర బిజెపి ప్రభుత్వ తరహాలోనే రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కూడా కల్లిబొల్లి కబుర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీ శ్రీనాగేశ్వరస్వామి పూజా కార్యక్రమాలు

పగిడ్యాల, జనవరి 11,ప్రభాతవార్త : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటలో వెలసిన శ్రీగంగా పార్వతీ నాగేశ్వరస్వామి తిరుణాల 13 నుండి పూజ కార్యక్రమాలతో ప్రారంభమవుతుందనీ, అందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్నీ పూర్తిచేశామనీ ఆలయ కమిటీ సభ్యులు చిలుకల శంకరెడ్డి, శ్రీనివాసులు తెలిపారు.గంగా పార్వతీ శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వస్తిశ్రీ శాలివాహన శక వర్షంబులు 1042 ఆగునేటి స్వస్తిశ్రీ చాంద్రామానేన శ్రీమత్ శ్రీక్రోది నామసంవత్సరం శ్రీగంగా పార్వతీ నాగేశ్వరస్వామి తిరుణాల ఉత్సవములు ప్రారంభమయ్యాయ న్నారు. మన ఊరు మన గుడి కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల దాతల ఆర్థిక సహకారంతో శ్రీగంగా పార్వతి శ్రీనాగేశ్వరస్వామి తిరుణాలను పురష్కరించుకుని నూతనంగా రథం తయారు చేయించేందుకు మధ్యప్రదేశ్ నుండి ఏగికర్ర తెప్పించామన్నారు. రథ శిల్పులు గణపురం సుబ్రమణ్యం ఆచారి, ఎర్రమఠం నాగరత్నం ఆచారి రథం ప్రపంచంలోనే శివాలయములకు సంబంధిం చిన దేవతామూర్తులు రథంలో పొందపరిచారన్నారు. రథం ఏత్తు 27అడుగులు, వెడల్పు 14అడుగులలో నిర్మాణణలో 20సింహాలు, 20గుర్రాలు, 12ఏనుగులు శిల్పులు నైపుణ్యం చూపరులను అకట్టుకుంటుందన్నారు. స్వామివారల తిరుణణల 14సాయంత్రం కళ్యాణ మహోత్సవం, 15న సాయంత్రం రథోత్సవం, 16న పారువేట 17న వసంతొత్సవకార్యక్రమాలు వుంటాయనీ తెలిపారు. రథం నిర్మాణం రూ.25లక్షలు కాగా రథశాల రూ. 16లక్షలు ఖర్చువచ్చిందన్నారు. నూతన రథ నిర్మాణణ ప్రారంభము 2024 పిబ్రవరి 25తేది నుండి స్వామివారల తిరుణాల ఈనెల 17వతేదీ వసంతోత్సవంతో ముగిసేవరకు అయ్యేంతవరకు దీక్షను చిలుకల శంకరెడ్డి, చిలుకల రామలింగేశ్వరెడ్డి, మూర్తి యుగంధరెడ్డి అంబటి మోక్షేశ్వరెడ్డిలు కొనసాగించడం విశేషం సంక్రాతి తిరుణాలలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలనీ వారు కోరారు.

వైసిపి మండల అధ్యక్షులుగా అట్లా గోపాల్‌రెడ్డి

తుగ్గలి,జనవరి 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని పెండేకల్ గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు,మారెళ్ల సింగల్ విండో మాజీ అధ్యక్షులు,వైసిపి సీనియర్ నాయకులు పెండేకల్ అట్లా గోపాల్‌రెడ్డికి వైసిపి మండల అధ్యక్షులుగా పదవి ఇస్తూ వైసిపి కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన అట్లా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి,పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి,మాజీ ఎమ్మెలే య శ్రీదేవమ్మ,మండల వైసిపి నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే క్రమశిక్షణతో వైసిపి పార్టీ అభివృద్ధికి మరింత భాద్యతతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు,సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్‌గా బొమ్మనరవిరెడ్డి నియామకం

వెల్దుర్తి,జనవరి11,ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపి జిల్లా,మండల నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు అన్నారు.ఈ సందర్భంగా శనివారంఆయన మాట్లాడుతూ మండల వైకాపా కన్వీనర్‌గా బొమ్మనరవి రెడ్డిని 5వ సారి ఎన్నుకోవడం సంతోషకర విషయమన్నారు.అదేవిధంగా జిల్లాకమిటీలో మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డినిజిల్లాకార్యదర్శిగా ఇటీవల ఎన్నుకోవడం జరిగింది.వీరు పార్టీకి చేస్తున్న సేవలు గుర్తించి వీరినినియమిం చారన్నారు.వీరి నియామకంపై వైకాపా మండల,పట్టణ కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారన్నారు. పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవమ్మ ఆధ్వర్యంలో వీరిరువురుతో కలిసి పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.వీరిని నియమించిన వైకాపా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి,పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

వైసీపీ పార్టీ బలోపేతానికి కృషిచ

పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

–ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టునీడలో
–దేశ విదేశాల నుండి తరలివచ్చిన మిత్ర బృందం

వెలుగోడు, జనవరి 11, ప్రభాతవార్తః వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ పాఠశాల 1997-98 సంవత్సరానికి చెందిన పదవతరగతి పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వకంగా కలుసుకున్నారు. ముందుగా పూర్వ విద్యార్థులు బానసంచా కాల్చుతూ బజాభజంత్రిలతో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి పాఠశాల వరకు ఘనస్వాగతం పలికారు. సరస్వతీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా, నాన్ టీచింగ్ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తు మృతిచెందిన వారికి అలాగే పాఠశాలలో చదువుకొని మృతిచెందిన వారందరి ఆత్మశాంతి కోసం రెండునిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, రంగారెడ్డి, సత్యనారాయణ,ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు మగ్బుల్‌బాషా, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్, ఈశ్వరయ్య, సుదర్శనం, మహమ్మద్ ఇక్బాల్, రాజులు మాట్లాడుతూ ఎక్కడోపుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో అన్న సినీగేయం ఈ విద్యార్థులకు సరిపోతుందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పాఠాలు చెప్పిన గురువులను చదువుకున్న పాఠశాలలను పుట్టిన ఊరిని ఎప్పటికి మరువరాదన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదన్నారు. ఈపూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అమెరికా, దక్షణాఫ్రికా, భారతదేశంలోని నలుమూలల నుండి తమ మిత్రబృందాన్ని కలుసుకోవడానికి పూర్వవిద్యార్థులు తరలివచ్చారు. మిత్రబృందం ఒకరినొకరు పరిచయం చేసుకొని ఆనందంగా చదువుకున్న పాఠశాలలో కలియతిరిగారు. మిత్రబృందం తాము చదువుకున్నప్పుడు చేసిన అల్లర్లు, ఉపాధ్యాయులచే తిన్న తిట్లు, దెబ్బలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. అనంతరం పాఠాలు నేర్పిన గురువులను దుష్శాలువలు, పూలమాలలు, మెమోంటోలను ఘనంగా సన్మానించారు. తదుపరి మిత్రబృందానికి మెమోం టోలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు జయరామిరెడ్డి, సుల్తాన్ మోహిద్దీన్, శ్రీనివాసులు, శ్రీరాములు, నారాయణలతో పాటు ఆర్గనైజర్లు, గోవర్ధన్‌రెడ్డి, హేమంత్‌కుమార్, జాకీర్, మదన్, రవినాయక్, చాంద్ బాషా, సుమిత్ర గుల్జార్ బాను, యల్లశేషయ్య, సుధాకర్, రాజశేఖర్, వెంకటేష్, చిన్న,సంగీత మిత్రబృందం పాల్గొన్నారు.

మోడీ సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

:– అవినీతిపరుల భరతం పడతా..

పెద్దకడుబూరు, జనవరి 11,ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండ అవినీతికి పాల్పడే నాయకులు, అధికారుల భరతం పడతానని బిజెపి పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి ఆదోని డివిజన్ ఇంచార్ జ,ప్రముఖ న్యాయవాది పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక కళ్యాణ మండపం నందు మండల బిజెపి అధ్యక్షురాలు గుమ్మల మేరీ ఆధ్వర్యంలో బిజెపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శి రామకృష్ణ,జనసేన మండల నాయకులు గణేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న బిజెపి నాయకులు,కార్యకర్తలకే గుర్తింపు ఉంటుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత బిజెపి,టిడిపి,జనసేన నాయకులకు ఉందన్నారు. గత వైసిపి పాలనలో దౌర్జన్యాలు,అక్రమ కేసులు తప్ప ఏమీ అభివృద్ధి జరుగలేదన్నారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఇన్నిసార్లు ఎలా గెలుస్తారో అర్థం కావడం లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లేందుకు కూడా పోలీస్ బందోబస్తుతో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పేదప్రజలకు ఎవరైనా ఇబ్బంది పెట్టి వారిపై అన్యాయంగా కేసులు పెట్టినా..వారి స్థలాలు ఆక్రమించుకున్నా..తాము న్యాయవాదిగా ముందుంటానని అటువంటి అక్రమదారుల భరతం పడతానని హెచ్చరించారు. రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ,సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మండల అధ్యక్షురాలు మేరీ మాట్లాడుతూ మండలంలో కొంతమంది డమ్మీ బిజెపి నాయకులు ఉన్నారని వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,గతంలో గ్యాస్‌సిలిండర్లు ఇప్పిస్తామని ప్రజలతో వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేసిన వారు కూడా బిజెపి నాయకులమని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

రైతులు పశువుల పెంపకాన్ని కోనసాగించాలి

ప్యాపిలి జనవరి11(ప్రభాతవార్త): రైతులు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకాన్ని కోనసాగించాలని మిని గోకులం షెడ్ ప్యాపిలి ఇన్‌చార్జీ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని మెట్టుపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెంగళాంపల్లె, మెట్టుపల్లె, పిఆర్.పల్లి,హెచ్ఆర్.పల్లి, మాన్‌దొడ్డి, నల్లమేకలపల్లి, చంద్రపల్లి, చిన్నపూజర్ల గ్రామాలలో గోకులం షెడ్లను ప్రారంభించినట్లు ప్రకటించారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి పశువుల పెంపకం కోసం ముందుకు వస్తే ప్రభుత్వం గోకులం షెడ్లను మంజూరు చేస్తుందని, పశువుల పెంపకం కోసం బ్యాంకులలో రుణాలను ఇస్తారని తెలిపారు. గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని ఆదాయాన్ని పెంచు కోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడివో శ్రీనివాసరావు, ఏపివో వెంకటరమణ, రవీంద్ర, మాజీ ఎమ్పీపి శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, అంకిరెడ్డి, ఖాజాపీరా, మెట్టుపల్లె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నవ చరిత్ర..నవశక్తి యువతతోనే ప్రారంభం..

:–ప్రముఖ న్యాయవాది ప్రభాకర్..

కోసిగి, జనవరి 11, ప్రభాతవార్త: విజ్ఞాన సాంకేతిక యుగంలో యువశక్తి కడలి కెరటంలా పొంగి ముందుకు సాగాలని, నవచరిత్ర, నవశక్తి యువతతోనే ప్రారంభమవు తుందనికర్నూలు కోర్టు ప్రముఖ న్యాయవాది ప్రభాకర్ పేర్కొన్నారు.ఆదివారం స్వామి వివేకనందస్వామి జయంతి సందర్భంగా ఆయన యువతతోమాట్లాడారు యువతరం అంటే భావితరం అని, దేశాన్ని, సమాజాన్ని ముందుకు నడిపించబోయే పౌరులన్నారు.. యువశక్తి దేశానికిబలం, దేశానికి గొప్ప ఆస్తి అంటూ నేడు ఏ దేశమైనా ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగంపై దృష్టి పెట్టాలన్నారు ముఖ్యంగా నేటి యువతలోఅపారమైన శక్తియుక్తులు దాగి ఉన్నాయని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే యువత గగనంలో హరివిల్లై వెలుగుతారన్నారు. చదువుసంస్కారం గొప్ప ఆలోచనలు కలగలిపితే భవిషత్ దర్పణంలో కనిపిస్తుందని, ఆ దిశగా యువత ముందడుగు వేయాలన్నారు. అప్పుడేదేశ, దశ కనిపిస్తుందని, కానీ కొంతమంది యువకులు పుట్టకతో వృద్ధులు అని శ్రీశ్రీ చెప్పారని తెలిపారు..యువత బరువు, బాధ్యతలనుమరిచిపోయి వృధాగా కాలయాపన చేస్తూ నిర్జీవంగా జీవిస్తున్న యువకులను చూసి శ్రీశ్రీచిన్న చురక అంటించాడని వివరించారు. నెల్సన్‌మండేలా, ఆంగ్‌సాన్ సూకీ, రోజారియో, చేగువేరాలాంటి మహానీయులను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం బంగారు భవిష్యత్తు కోసం జై జవాన్, జై కిసాన్, జై భారత్ నినాదంతో యువత నడుం బిగించి ముందుకు సాగవలసిన సమయం ఆసన్నమయిందన్నారు..అందుకే స్వామి వివేకనందుని జీవితాన్నే ఆదర్శంగా ముందుకు వెళ్తూ అవినీతి, అక్రమాలను, పాతాళానికి అణిచివేసి భారతదేశ ప్రగతిని జగతికి చాటుదామని పిలుపునిచ్చారు..

కనకాద్రిపల్లె మిని గోకులాన్ని ప్రారంభించిన టీడీపీ నాయకుడు విఆర్ లక్ష్మిరెడ్డి

కొలిమిగుండ్ల, జనవరి11, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో శనివారం రూ.2.50లక్షలతో నిర్మించిన మిని గోకులాన్ని గ్రామ టీడీపీ నాయకుడు వి.ఆర్.లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిని గోకుల షెడ్‌ను గ్రామంలోని మూరబోయిన నాగశేఖర్‌కు ప్రభుత్వం మంజూరు చేసిందని అలాగే దాని నిర్మాణానికి రూ.2.50లక్షల నిధులను కూడా మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటమల్లారెడ్డి, సర్పంచ్ శివశంకర్, ఉపసర్పంచ్ రామలక్ష్మన్న, వెన్నపూస రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలు

కొలిమిగుండ్ల, జనవరి11, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శనివారం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల వడ్డెర సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడు, రేనాటి వీరుడైన మన జాతి ముద్దబిడ్డ వడ్డె ఓబన్న 218వ జయంతిని ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. వడ్డెర జాతి తరుపున కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని కొలిమిగుండ్ల మండల వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డె వెంకటయ్య, వెంకటస్వామి, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, ఆంజనేయులు, శ్రీరాములు, మహేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయస్థాయిలో తీర్చిదిద్దాలి

కర్నూలు హాస్పిటల్, జనవరి 11, ప్రభాతవార్తః క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని ఇండియన్ అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్ పేర్కొన్నారు. నగరంలోని లక్షఫుట్‌బాల్ సెంటర్స్‌ను ఇంచార్జీ మరియు పారా ఒలంపిక్స్‌మెడలిస్టు దీప్తి సందర్శించారు. ఈసందర్భంగా నాగపురి రమేష్ మాట్లాడుతూ టాలెంటెడ్ ప్లేయర్స్‌ను వెతికి మంచి తర్ఫీదు అందించి అంతర్జాతీయస్థాయిలో వారిని తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. పారా ఒలంపిక్స్ మెడలిస్టు దీప్తి మాట్లాడుతూ ఒలంపిక్స్‌లో మెడల్ సాధించడానికి ఎంతో కఠోరమైన ట్రైనింగ్ అందుకున్నాను మీరు కూడ చక్కటి ప్రాక్టీసునుచేస్తు జాతీయస్తాయి, అంతర్జాతీయస్థాయిలో మంచిపేరుతీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కర్నూలు లక్షసెంటర్ ఫుట్‌బాల్ కోచ్ బ్రహ్మకుమార్, అథ్లెటిక్స్‌కోచ్ హారిక పాల్గొన్నారు.

మండల సమస్యలు పరిష్కరించాలని సిఎంకు వినతి

:– ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్

హొళగుంద, జనవరి 11,ప్రభాతవార్తః: హొళగుంద మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిబిఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్ విన్నవించారు. సిబిఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్ శనివారం మంగళగిరిలోని తెదేపా కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ముల్లా మోయిన్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అహ్మద్,ముస్తాక్ అహ్మద్‌ల సహకారంతో సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యంగా హొళగుంద–ఢణాపురం రోడ్డు సమస్యను సిఎంకు వివరించినట్లు తెలిపారు. అలాగే ముస్లిం మైనార్టీల ఈదగ్గ మరియు స్మశాన వాటికకు ప్రహారీగోడ(కాంపౌండ్ వాల్) నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబును కోరినట్లు తెలిపారు. ఇందుకు సన్దించిన సిఎం చంద్రబాబునాయుడు తప్పకుండ మండలంలో సమస్యలన్నింటిని కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ముల్లా మోయిన్ తెలిపారు. ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్‌డిఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి..!

దేవనకొండ, జనవరి 11,ప్రభాతవార్త: ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళుతుందని కోడుమూరు బిజెపి ఇంచార్జ్ ప్రేమ్‌కుమార్,మండల బిజెపి అధ్యక్షుడు బోల్లెద్దుల కిరణ్ కుమార్‌లు పేర్కొన్నారు. నూతన మండల బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ముందుగా ఆంజనేయస్వామి గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి బిజెపి బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు ప్రధాన రహదారుల గుండా దేవనకొండ క్రాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీకి విధేయతగా పనిచేసే వారికి పార్టీ బలోపేతానికి చేసిన కృషికి నిదర్శనంగా తగు గుర్తింపు వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఓ వైపు అభివృద్ధి,మరోవైపు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. గ్రామాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేసేందుకు అందరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. తదనంతరం నూతన బిజెపి మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్‌ను కార్యకర్తలు,బూత్ అధ్యక్షులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి,గిడ్డయ్య, మాబుభాషా,హైదర్‌భాషా, సోమేష్,హుసేని, సుంకన్న,నరసింహ, దయాకర్,రామాంజినేయులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం జూబ్లీ వేడుకలకు పీఠాధిపతికి ఆహ్వానం

మంత్రాలయం, జనవరి 11,ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలో నేడు జరిగే ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కాలేజీ వజ్రోత్సవవేడుకలకు మంత్రాలయం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులకు నిర్వాహకులు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు.ప్లాటినం జూబ్లీ కమిటీ సభ్యులు మాచాని వెంకటేష్, మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, డా.వెంకటేశ్వర్‌రావు,కామలే గణేష్, ఈరన్నగౌడ్ తదితరులు పీఠాధిపతిని కలిసి వేడుకలకు రావాల్సిందిగా పీఠాధిపతిని కోరారు.ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ నేడు జరిగే ప్లాటిన ం జూబ్లీ వేడుకలకు శ్రీ రాఘవేంద్రస్వామి ఆశీస్సులు మెండుగా ఉంటాయని ఆశీర్వదించారు.అనంతరం నిర్వాహకులను స్వామివారి ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

బ్రహ్మణులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోండి

కర్నూలు విద్య, జనవరి 11, ప్రభాతవార్తః బ్రహ్మణులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ వెంకటరామరాజు పిలపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మణుల కోసం దేశంలోనే ప్రథమంగా కార్పొరేషన్‌స్థాపించిన ఘనత టిడిపికి దక్కుతుందని ఆయన తెలిపారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల రూ.5 లక్షల ఇన్సురెన్స్ కవరేజ్ ఉన్నందువల్ల ప్రతి బ్రహ్మణ కుటుంబ సభ్యులు సభ్యత్వం తీసుకోవాలని రామరాజు కోరారు. బ్రహ్మణుల అభివృద్ధి సంక్షేమం కొరకు టిడిపి కట్టుబడి ఉందని వెంకటరామరాజు తెలిపారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

క్రిష్ణగిరి, జనవరి11, ప్రభాతవార్త: మండల పరిదిలోని కటారుకొండ గ్రామానికి చెందిన బోయ లక్ష్మన్న(62) పాము కాటుతో శనివారం మృతి చెందినాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొండ ముచ్చు కోతులు కంది పంటను పాడు చేస్తున్నామని శుక్రవారం కోతుల కావలి వెళ్లారు.సాయిం త్రం ఇంటికి తిరుగు వచ్చు సమయంలో రస్తా నడుచుకుంటూ వస్తుండగా కాలికి పాము కాటు వేసింది.దీంతో అతను కుటుంబసభ్యులకు తెలియ జేయగా ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యం కోసం డోన్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ కోలుకోలేక మృతి చెంది నాడు.కుమారుడునాగరాజు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ మల్లికార్జున తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రద్దు

కర్నూలు మున్సిపల్, జనవరి 11, ప్రభాతవార్తః ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం 13వ తేది సోమవారం ఉండదని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రభుత్వ సెలవుల కారణంగా కార్యక్రమం రద్దచేయడం జరుగుతుందని నగర ప్రజలు గమనించగలరని కమిషనర్ పేర్కొన్నారు.

మైపర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

కర్నూలు విద్య, జనవరి 11, ప్రభాతవార్తః కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శనివారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో డా.సురేష్‌బాబు, డైరెక్టర్ అఫ్ అడ్మినిషన్స్ జేఎన్‌టియు అనంతపురం వారు మరియు డా.ఏ శివకుమార్ డైరెక్టర్ అఫ్ ఎవల్యూషన్స్ జేఎన్‌టియు అనంతపురం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు వారి భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దుకోవాలో తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం ఏ ఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ స్టెల్లా సతీష్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, డీన్ అఫ్ అకాడమిక్స్ డా.రాజకుమారి, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ రఘువీర్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ మరియు కల్చరల్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది.

ఘనంగా వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు

నందవరం, జనవరి 11, ప్రభాతవార్తః వడ్డే ఓబన్న జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని వడ్డే శ్రీను, బీమన్న, నాగరాజులు అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు ఘనంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సరమోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఆయన విలువలు సూచనలు పాటిస్తు మెరుగైన సమాజంకోసం కృషిచేయాలన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అందించిన స్ఫూర్తిని అందరు స్మరించుకోవాలన్నారు. వడ్డే ఓబన్న ఉయ్యలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం చాల ముఖ్యమైనదన్నారు. ఆయన ధైర్యం నిస్వార్థం, దేశభక్తి, నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వడ్డే సంఘం నాయకులు ఆంజి, లింగన్న, నాగార్జున, జమ్మన్న, వడ్డే కులస్థులు పాల్గొన్నారు.

దేవనకొండ వైసిపి మండల కన్వినర్‌గా వడ్డే రామకృష్ణ(కిట్టు)

దేవనకొండ, జనవరి 11,ప్రభాతవార్త: వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దేవనకొండ వైసిపి మండల కన్వినర్‌గా వడ్డే రామకృష్ణ(కిట్టు)ను నియమించారు. ప్రస్తుతం జడ్‌పిటిసిగా కొనసాగుతున్న కిట్టును వైసిపి మండల కన్వినర్‌గా ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే విరుపాక్షి,వైసిపి మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ పటిష్టం కోసం అందరిని కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

నెలనెలకు తల్లిబిడ్డ ఆరోగ్యంపై వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు, జనవరి11,ప్రభాతవార్త: ప్రతి మహిళ గర్భవతి తప్పని సరిగ్గా పౌష్టిక ఆహార జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న జిఎన్ఎం నర్సు మానస తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు ఉచితంగా నిర్వహించిన స్కానింగ్ కేంద్రానికి హాజరైన గర్భవతి మహిళలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ రాయుడు ఆదేశాల మేరకు మహిళలకు ఆరోగ్యజాగ్రత్తలపై అవగాహన కల్పించామని అన్నారు. ముఖ్యంగా తల్లి బిడ్డ ఆరోగ్య జాగ్రత్తలపై ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు. ఆహారం తీసుకునే క్రమంలో గర్భవతులు ఉడికించిన గుడ్డు తినాలని సూచించారు. బిడ్డ బరువు, తల్లి బరువును ఎప్పటికప్పుడు చూసుకునే విదంగా వైద్యాధికారులను దగ్గరకు వెళ్లి సలహలు సూచనలు పాటించాలని వివరించారు. ఆకుకూరలు, మాంసహారం, పాలు, పండ్లు తదితర పదార్థాలను గర్భవతులు తీసుకోవాలన్నారు.

వడ్డెఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలిసుకోవాలి..

కోసిగి, జనవరి 11, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహరెడ్డి సేనాధిపతి వడ్డెఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలని కోసిగి వడ్డెర సంఘం నాయకులు అన్నారు..శనివారం కోసిగిలోని వడ్డెగేరిలో స్వాతంత్ర్య పోరాటయోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలనుకోసిగి వడ్డెర సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా జరుపుకున్నారు.. ముందుగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి తరం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న ఆశయాలను కొనసాగించేలా ప్రతి ఒక్కరుసిద్ధపడాలన్నారు.. వడ్డె ఓబన్న జయంతి జనవరి 11ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఆదేశాలు ఇవ్వడం ఎంతో హర్షనీయమన్నారు..స్వాతంత్ర్య ఉద్యమంలో రేనాటి పాలెగాళ్ల అధీనంలో ఉన్న ప్రాంతాలను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి అప్పగించే విషయంలో జరిపిన పోరాటంలో వడ్డె ఓబన్న ముందుండి పోరాటంచేయడం జరిగిందన్నారు..ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల జనభా కలిగిన వడ్డేరలను కూటమి ప్రభుత్వం గుర్తించడం ఆనందదాయకమ

హిందువుల మనోభావాలు దెబ్బతిసే విధంగా అటవీశాఖ నిబంధనలు

: శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులపై అధిక వసూలు
: కర్నాటక రాష్ట్రానికి చెందిన భక్తులు వెంకటాపురం గ్రామంలో నిరసన
: ఉన్నతాధికారుల ఆదేశాలతోనే వసూలు చేస్తున్నాము
: బిజెపి విశ్వహిందు పరిషత్, హైందవ సంఘాలు రాకతో సర్దుమనిగిన నిరసన

ఆత్మకూరు, జనవరి11, ప్రభాతవార్త:
హిందువుల మనోబావాలను దెబ్బతిసే విదంగా అటవీశాఖ అధికారుల నిబందనలు ఉన్నాయని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది సుదర్శన్, విశ్వహిందు పరిషత్ శ్రీధర్‌గుప్తా, ఆర్ఎస్ఎస్ హైందవ సంఘ నాయకులు ఆవులరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ నాగులూటి రేంజ్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కర్నాటక రాష్ట్రానికి చెందిన దాదాపు 2వేల మందికి పైగా పాదయాత్రగా నల్లమల అటవీ మార్గం మీదుగా వెళ్లేందుకు సిద్ధమైయ్యారు. మరోవైపు శ్రీశైలం పుణ్యక్షేత్రంలో సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్న కార్యక్రమానికి హాజరవుతున్న భక్తుల నుంచి అటవీశాఖ అధికారులు అధిక వసులకు పాల్పడుతున్నారని కరట్నక భక్తులు కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శ్రీశైలం వెళ్లే ప్రతి పాదయాత్రికుడు తప్పనిసరిగ్గా అటవీశాఖ అధికారులకు చలన చెల్లించాల్సిందేనని నిబందనలు అమలు చేయడంతో వెంటనే అగ్రహం వ్యక్తం చేసిన వెంకటాపురం గ్రామస్తులు భక్తులతో కలసి నిరసన కార్యక్రమాలను చేపట్టారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు వెంటనే ట్రెంచి కాల్వ సమీపంలోని పంట పొలాల వద్ద పాదయాత్రికుల వద్ద నుంచి డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని అటవీశాఖ అధికారులను ప్రశ్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేము డబ్బులు వసూలు చేస్తున్నామని బిజెపి నాయకులకు, అటవీశాఖ అధికారులు సమాదానం ఇచ్చారు. జీఓ నెంబరులు ఉన్నాయా, కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త నిబందనలు అటవీశాఖ అధికారులకు అమలు చేసి ఉంటే మాకు

చూపించాలనిఅక్కడే ప్రశ్నించారు. దాదాపు అరగంట సేపు, అటవీశాఖ, బిజెపి నాయకుల మద్యలో వాగ్వదం జరిగింది. కర్నాటక నుంచి చిన్నపిల్లలు, మహిళలు, శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్తున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారుల అడ్డంకులకు మరికొందరు భక్తాదులు అడ్డంకులు వేస్తున్నారు. నల్లమలలో వెలసిన సప్తశివాలయాలు అత్యదికంగా అడవి ప్రాంతంలోనే ప్రసిద్ధిగాంచిన ఆలయాలు ఉన్నాయని, ఈ ఆలయాలకు అటవీశాఖ అధికారలు ఎన్నడులేని విదంగా పాదయాత్రీకుల నుంచి శివభక్తుల నుంచి అధిక వసూలు చేయడం సరైంది కాదని ద్వజమెత్తారు. ఈ విషయంపై అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించేందుకు బిజెపి పార్టీ నాయకులు, విశ్వహిందు పరిషత్, హైందవ సంఘాల నాయకులతో కలసి పెద్దఎత్తున్న ఆందోళనలు చేపడుతామని బిజెపి నాయకులు పిలుపు నిచ్చారు.

నంద్యాల మున్సిపాలిటీ ప్రజల ప్రాణాలను రక్షిస్తుందా..

నంద్యాల, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి
రాష్ట్రంలోని ప్రజలందరికి మంచినీటిని సరఫరా చేస్తామని ఒక వైపు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతుంటే ఇక్కడ మాత్రమే నిత్యము తాగడానికి అందించే మంచి నీరు బురద, ఇసుక,ఎర్రమట్టితో కూడిన నీటిని సరఫరా చేస్తు ప్రజలను ప్రాణానలు హరిస్తుందని అసలు ఇక్కడు మున్సుపాల్టి ప్రజల ప్రాణాలను రక్షిస్తుందా లేక? చంపడానికి యత్నిస్తుందా? అనేఅనుమానాలు ఇక్కడ ప్రజలను రూకెత్తిస్తున్నాయి. వివరాలోకి వెల్లితే నంద్యాల మున్సుపాల్టిలోని 17వారుండ అంటే ఫరూక్ నగరు లో ప్రజలకు మున్సుపాల్టి అందించే మంచి నీటి బురదుల, ఎర్రమట్టితో సరఫరా చేస్తున్నారు. వీటని అక్కడి జనము తాగడము వల్ల రోగాలు బారిన పడుతున్నారు. ఈ వార్డు సాక్షాత్తు రాష్ట్ర న్యాయ శాఖ, ముస్లింమైనార్టి సంక్షేమ శాఖమంత్రి పేరున కొనసాగుతున్న కాలనీ అలాంటి కాలనీలోనే ఇలాంటి నీరు సరఫరా చేస్తున్నాంటే ఇక మిగలతా వార్డులకు మున్సుపాల్టి ఎలాంటి నీరు అందిస్తుందో మీకే అర్థము అవుతుంది. ముఖ్యంగా డిశంబరులో నెలలో మున్సుపాల్టి స్టోరేజి ట్యాంకులను శుబ్రము చేశారు. అసమయంలో పైడిక తీత పనులె సరిగ్గా చేయక పోవడముతో కులాయిలకు మురికి నీరు రావడముతో జరుగుతుంది,..తర్వాత నుండి ఇసుక వస్తుందని కాలనీవాసులు అంటున్నారు. దీని వల్ల మోటార్లు వేసినప్పుడు మోటార్ల చయందు ఇసుక చేరి మోటార్లు చెడిపోవడమే కాకుండా అనీరు సేవించడము వల్ల మా కుటుంబాలకు జబ్బులు వస్తున్నాయని అంటున్నారు. ఈ మోటార్ల రిపేరు వేలాది రుపాయలు ఖర్చు అవుతున్నాయని వాపోయారు. 20 రోజుల నుండి వార్డులో ఇదే పరిస్థితి నెలకొనిందని అంటున్నారు.

సుండిపెంటలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి11, ప్రభాతవార్త
శ్రీశైలం టు హైదరబాద్ రహదారి అయిన సుండిపెంట అటవిశాఖ బయేడైవర్సిటి ల్యాబు వద్ద శనివారంనాడు సుండిపెంట టుటౌన్ సబ్‌ఇన్స్పెక్టర్ అఫ్ పోలిస్ బి.వి. సుబ్బారెడ్డి పర్యవేక్షణలో టుటౌన్ పోలీసులు వాహనాల తనీఖీలు చేప్పట్టారు. తనీఖీల్లో బాగంగా వాహనాలకు సంబందించిన నకలు కాఫీలను తనీఖీలు చేసారు. అదే విధంగా ద్విచక్ర వాహనాదారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భగా ఎస్.ఐ సుబ్బారెడ్డి మాట్లడుతూ హైదరబాద్ నుండి శ్రీశైలంకు వచ్చే వాహనాలను తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. వాహనాదారులు మీతిమీరిన వేగం వేళ్లకుండా క్షేమ కరమైన ప్రయాణం చేయాలని సూచన చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనీఖీల్లో సుండిపెంట రెండవపట్టణ హెడ్ కానిస్టేబుల్స్, రామరాజు, వేణుగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

మంత్రాలయం, జనవరి 11, ప్రభాతవార్త:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక హైకోర్టు జడ్జి ఉమ శనివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి మండల తహశిల్దార్ సల్కాపురం రవి, శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట విఆర్ఓ భీమన్నగౌడ్, పిఆర్ఓవ్యాస రాజాచారి తదితరులు ఉన్నారు.

ఆహార నాణ్యతపై కమిషనర్ ఆరా

కర్నూలు మున్సిపల్, జనవరి 11, ప్రభాతవార్తః

అన్న క్యాంటీన్‌లో ప్రజలకు అందిస్తున్న ఆహార నాణ్యతను నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శనివారం కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్నక్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ నిరా వ్యాహకులకు సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వం రూ.5లకే నాణ్యమైన భోజనం అందిస్తుందని దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

కొలిమిగుండ్ల మండల వైసీపీ అధ్యక్షులుగా అంబటి గురివిరెడ్డి నియామకం

కొలిమిగుండ్ల, జనవరి11, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా చింతలాయిపల్లె గ్రామానికి చెందిన అంబటి గురివిరెడ్డిని నియమించారు. ఈ మేరకు అంబటి గురివిరెడ్డి బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని శనివారం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శాలువకప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంబటి గురివిరెడ్డి మాట్లాడుతూ మండలంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే వైసీపీ మండల అధ్యక్షులుగా నియామకానికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈయన వెంట చంద్రమోహన్‌రెడ్డి ఉన్నారు.

స్వరాజ్యం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు అందరు గుర్తించుకోవాలి

- ఎంపీ బస్తిపాటి నాగరాజు
కర్నూలు హాస్పిటల్, జనవరి 11, ప్రభాతవార్తః
స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్రనుపోషించి స్వరాజ్యం కోసం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చేసినసేవలు ప్రతిఒక్కరు గుర్తించుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన నగరంలోని తన కార్యాలయంలో ఓబన్నకు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మొదటితరం స్వాతంత్ర్య సమరయోధుడిగా పేరుగాంచిన వడ్డే ఓబన్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యలవాడ

నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పనిచేస్తు రైతులపై బ్రిటీష్‌వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845లో నిర్వహించిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. తొలి నుండి వడ్డే ఓబన్న పేద రైతుల, గ్రామస్థుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేయాలని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్తు తరాల వారికి తెలియజేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని ఎంపీ తెలిపారు.

ఆత్మకూరు మండలంలో మినిగోకులాల షేడ్లు ప్రారంభం

: పాడిరైతుల అభివృద్ధి కోసం ఎన్‌డిఏ కూటమి
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో 25మంజూరు
: టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మహనంది గంగాదేవి, రాజేంద్రారెడ్డి

ఆత్మకూరు, జనవరి11, ప్రభాతవార్త:
జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం క్రింది పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మంజూరైన మిని గోకుల షేడ్లను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పిన్నాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి, టిడిపి సీనియర్ నాయకులు మహనంది రాజేంద్రారెడ్డిలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని పిన్నాపురం, పెద్దనంతాపురం గ్రామాలలో నూతనంగా నిర్మించుకున్న మిని గోకుల షేడ్లను ప్రారంభించారు. అర్హులైన లబ్దిదారులు పిన్నాపురం లోకసానిలక్ష్మిదేవి రూ.2.30లక్షలు నిధులు, పెద్దనంతాపురం వెంకటరెడ్డి రూ.2.30లక్షలు నిధులతో నూతన మిని గోకుల షేడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి గ్రామీణశాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ తన సొంత నియోజకవర్గంలో రాష్ట్రవ్యాప్తంగా మిని గోకుల షేడ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఆత్మకూరు మండలంలో తయారైన గోకుల షేడ్లను ప్రారంభించామన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఆత్మకూరు మండలంలో మొత్తం 25 గోకులషేడ్లు మంజూరు కాగా అందులో 6 గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులు 15 పూర్తి గా నిర్మాణం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇతర గ్రామాలలో మిని గోకులను త్వరలోనే షేడ్లను ప్రారంభించపోతున్నామని వివరించారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చేసే దిశగా పాడిరైతులకు, పశువులకు షేడ్లు నిర్మించాలనే లక్ష్యం ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వానికి

దక్కిందని గుర్తు చేశారు. త్వరలోనే మండలంలో అర్హులైన లబ్దిదారులతో అన్ని విదాలుగా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ అసిస్టేంట్ డైరెక్టర్ ఏడిఏ అరుణ, ఎన్ఆర్ఈజిఎస్ సీసీ మస్తాన్, ఏపిఓ నాగమ్మ, టిడిపి నాయకులు వీరారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరమణ, మాజీ సిద్దపల్లి సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కురువ శ్రీనివాసులు, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్‌అసిసేంట్‌లు, టెక్నికల్ అసిస్టేంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య..

మిడుతూరు జనవరి 11 ప్రభాతవార్త:
మండలంలోని రోళ్ళపాడు గ్రామంలో శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలుపరుస్తున్న గోకులం షెడ్లను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం గోకులం షెడ్లకు నిధులు నిలిపివేయడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి సమస్య తలెత్తకుండా టిడిపి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఉపసర్పంచ్ స్వామి రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాంద్ర సురేంద్ర నాథరెడ్డి, ఏపీవో జయంతి, తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్నను ఆదర్శంగా తీసుకోని ఐక్యమత్యంగా ముందుకు..

- జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి

కర్నూలు హాస్పిటల్, జనవరి 11, ప్రభాతవార్తః
బ్రిటీష్ వారిపై పోరుసలిపిన కీ.శే. వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలు జిల్లా టిడిపి పార్టీ కార్యాలయం నందు వడ్డేర సంఘం నాయకులు జె తిరుపాల్‌బాబు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ వడ్డే ఓబన్న పోరాటయోధుడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా ఉంటూ బ్రిటీష్ వారిపై కొనసాగించిన పోరాటంలో వెన్నుదన్నుగా ఉన్నారని పేర్కొన్నారు. వారి పోరాటాలను నేడు ఉమ్మడి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడుతూ వారి జన్మదిన వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు నిర్ణయించి జీఓను జారీచేశారని ఇప్పటికే వాల్మీకి జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నారని ప్రస్తుతం ఓబన్న జయంతిని కూడ పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు నిర్ణయించి తెలుగుదేశం పార్టీకి బీసీ సామాజిక వర్గం పట్ల ఉన్న అభిమానాన్ని మరోసారి రుజువు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వడ్డేర సోదరులు మంజునాథ్, డివి చంద్ర సర్వేశ్వరరావు, మాణిక్యం, వెంకటస్వామి, రామకృష్ణ, చంద్రిక, వెంకటేశ్వర్లు, లంక సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక వార్త

-2025 వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ రమేష్‌బాబు

కొలిమిగుండ్ల, జనవరి11, ప్రభాతవార్త:
నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నలను పొందుతున్న పత్రిక వార్త అని కొమిగుండ్ల సీఐ రమేష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వార్త 2025 క్యాలెండర్‌ను సీఐ రమేష్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. పత్రిక స్థాపించినప్పటి నుండి నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు చేరువైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రసూల్, లైన్ ఇన్‌స్పెక్టర్ జయనాయక్, గువ్వల వెంకటేశ్వరరెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్లతో పశువులకు రక్షణ..భద్రత..!

- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్

ఆస్పరి, జనవరి 11, ప్రభాతవార్త
గోకులం షెడ్లతో పశువులకు రక్షణ..భద్రత..ఉంటుందని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అట్టేకల్లు గ్రామంలో బంగి ఈశ్వరమ్మ అనే మహిళా రైతు నాలుగు పశువులకు రూ.1,85,000తో నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చేయాలన్న,పాడి పశువులు,రైతులు అభివృద్ధి చెందాలన్నా సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులం షెడ్లను పశువులు ఉన్న ప్రతిఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు పశువులకు రూ.1లక్ష15వేలు,నాలుగు పశువులకు రూ.1లక్ష85వేలు,ఆరు పశువులకు రూ.2లక్షల30వేలతో ప్రభుత్వం గోకులం షెడ్లను నిర్మిస్తుందని అర్హులైన రైతులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లతశ్రీ,ఎంపిటిసి రహీంతుల్లా,మాజీ ఎంపిటిసి శివకుమార్,సాగునీటి సంఘం చైర్మన్ బసవరాజు,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,మాజీ మండల కన్వినర్ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు మల్లికార్జునరెడ్డి,సతీష్‌కుమార్,మేకల రంగనాథ్,యుగంధర్, రాజ్ కుమార్, హనుమంతరెడ్డి,ఏపిఓ రామకృష్ణ,టెక్నికల్ అసిస్టెంట్ రాజేంద్ర,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రావూస్,దీక్షలో ముందస్తు సంక్రాంతి వేడుకుల

ఎమ్మిగనూరు. జనవరి11ప్రభాతవార్త:
రైతుల పంటలసిరి సంక్రాంతి పండుగా తెలుగువారికి ప్రీతికరమైనది సంక్రాంతి అని రావూస్ డిగ్రీ,దీక్ష జూనియర్ కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కళాశాల నందు ముందస్తు సంక్రాంతి సంబారాలు జరుపుకోన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిథులుగా సీఈఓ తిరుమలరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఈఓ మాట్లాడుతూ గంగిరెద్దులు కళాకారులు వీధి విధి తిరుగుతూ ఇంటిని దర్శిస్తారు, పాడి పంటలకు తీపిక సంకేతంగా కొత్త పొంగలి తయారు చేస్తారు సంక్రాంతి పండుగ రోజు కొత్త బట్టలు ధరించి పిండి వంటలతో అందరితో అహ్లాదకంరగా వేడుకులు జరుపుకోంటారన్నారు. ఇలా చిన్న నాటి రోజులను గుర్తు తెచ్చుకోని గ్రామాల్లలో ఎంతో అనందముగా గడుపుతూ ఉండేవారమని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా కళాశాల మైదానంలో విద్యార్థులు ముగ్గుల పోటిలను నీర్వహించారు అందులో మొదటి విజేతగా రావూస్ విద్యార్థులు ప్రతిభ కనబరించారు, రెండవ విజేతగా దీక్ష కళాశాల విద్యార్థులు గెలుపోందారు, వారికి సీఈఓ తిరుమలరెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఇర్ఫాన్, మద్దిలేటి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవ ఆస్తులపై మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు

: హర్షం వ్యక్తం చేసిన కర్నుడు క్రైస్తవ ఐక్యవేది
కర్నూలు, జనవరి 11, ప్రభాత వార్త :
క్రైస్తవ ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యాలయం కర్నూలు నందు తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ ప్రెసిడెంట్ జెట్టి ప్రభుదాసు అధ్యక్షతన క్రైస్తవ ఐక్యవేదిక నాయకుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక నాయకులు బైనగారి జాషువా దానియల్ మాట్లాడుతూ ఇటీవల మెడ్రాస్ హైకోర్టు వారు గత 30 సంవత్సరాలుగా సి ఎస్ నెంబర్ 124/ 94 కేసులో అనేక వాదోపవాదాలు విన్న పిదప మద్రాస్ హైకోర్టు పి పి ఏ బి సి (ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్) వారు అక్రమంగా ఆస్తుల అనేక్రాంతం చేశారని అలాగే అడ్మినిస్ట్రేషన్ లో ఎస్టిబీసీ(సమావేశం ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చెస్) వారు కూడా పూర్తిగా విఫలమై బాప్టిస్ట్ ఆస్తులు అన్యాక్రాంతం చేయూటలో ప్రముఖ పాత్ర వహించిందని కాబట్టి ట్రస్టీగా ఉన్న పీఏబీసీ వారిని పూర్తిగా తొలగించటం జరిగినది అని , అలాగే ఎస్టీ బీసీని వారిని కూడా అడ్మినిస్ట్రేషన్ నుండి తప్పిస్తూ

సంచలమైన తీర్పు ఇవ్వడమైనదని తెలియజేశారు. పిఏబిసికి మరియు ఎస్టీబీసీ వారికి వ్యతిరేకంగా వచ్చిన ఈ తీర్పు పట్ల క్రైస్తవ సంఘాలు మరియు తెలుగు బాప్టిస్ట్ సంఘాలు , పొల సమాజం నాయకులు కర్నూలు ఫీల్డ్ అసోసియేషన్ నాయకులు తీర్పును స్వాగతిస్తూ తమ హర్షం వ్యక్తం చేశారు. సామాజికంగా వెనుకబడినటువంటి ప్రజలకు విద్య వైద్యం ఉపాధి కల్పించుటకు బాప్టిస్ట్ మిషనరీలు ఏర్పాటు చేసిన సంస్థలను ఆస్తులను ఇకనైనా అన్యాక్రాంతం కాకుండా ప్రజలందరికీ ముఖ్యంగా క్రైస్తవ సమాజానికి ఉపయోగకరంగా ఉండుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు మరియు కర్నూలు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు బైన గారి జాషువా దానియల్ తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ ప్రెసిడెంట్ జిట్టి ప్రభుదాసు ప్రాపర్టీ కమిటీ చైర్మన్ ఈ ప్రభాకర్ రెవరెండ్ సాంసంగ్ జాన్ వెర్షన్ పాల్ రాజేష్ రవి ఆర్ పి సజీవన్ రెవరెండ్ విక్టర్ ఇమ్మానియేల్ కుమార్ పాల్గొన్నారు.